## కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు

# పథకాలకు ఉంటుందా?

- ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాల్సిందే..
- సైనికుల్లా పనిచేద్దాం.. ప్రగతికి బాటలు వేసుకుందాం..
- ఐదు వేల మెజార్టీ ఇస్తే మండలాన్ని దత్తత తీసుకుంటా..
- మంత్రి సత్యవతిరాథోడ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, చిత్రంలో మంత్రి సత్యవతి

గూడూరు, నవంబర్ 7 : అభివృద్ధి చెందుతున్న మానుకోట నియోజకవర్గం ప్రగతి బాటలో సాగాలంటే కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసిన నాయకులకే పట్టం గట్టాలన్నారు. గూడూరు మండల కేంద్రంలోని మహేశ్వరీ గార్డెన్‌లో మంగళవారం మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన 51 బూత్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథులుగా మంత్రితోపాటు జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు ఇటీవల గుండెపోటుతో చనిపోయిన పొనుగోడు సర్పంచ్ నలమాస వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు మన మానుకోట ఎలా ఉంది.., ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తున్నదన్నారు. పక్క రాష్ట్రంలో రూ.4వేల పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ తెలంగాణలో ఇస్తామంటే ఎవరూ నమ్మరని అన్నారు. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే గ్యారెంటీ లేని పథకాలను ప్రచారం చేస్తున్నారని, అసలు వారికి, వారి నాయకత్వానికే గ్యారెంటీలేదని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ రూ.200 పింఛన్ ఇస్తే, ఇప్పుడు బీఆర్ఎస్ రూ.2వేలు ఇస్తున్నదని, మళ్లీ అధికారంలోకి రాగానే రూ.5వేలు ఇస్తామన్నారు. రైతులకు రైతుబీమా, రైతుబంధు, 24గంటల విద్యుత్ ఇస్తున్నది కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాస్తున్నారని, వారిని ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరను రూ1200లకు పెంచిందని మేము అధికారంలోకి రాగానే 400లకే ఇస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న 93 లక్షలమంది పేదలకు సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి పేరిట మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను బూత్ కమిటీ కన్వీనర్, సభ్యులు ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ తీసుకురావాలన్నారు. 5 వేల మెజార్టీ ఇస్తే మండలాన్ని దత్తత తీసుకుని అన్ని రంగాల్లో తానే స్వయంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పోడు రైతులకు పట్టాలిచ్చి రైతుబంధు, రైతు బీమా అందిస్తున్నట్లు చెప్పారు.

### నమ్మి మోసపోయాను: ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కొంతమంది నాయకులను తాను నమ్మి మోసపోయానని, గుణపాఠం వచ్చిందని, ఇక నుంచి ఆ తప్పు చేయనని మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఇప్పుడున్న నాయకులే నిఖార్సయిన నాయకులని, వారి కోసం తాను ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. నలమాస వెంకన్న కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మన నాయకులు ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని, ప్యాకేజీల స్టార్‌లు మనకు అవసరం లేదన్నారు. ఇప్పుడున్న మీరే నా బలం, బలగమని అన్నారు. గతంలో తన వల్ల పొరపాటు జరిగితే క్షమించాలని కోరారు. పోలింగ్‌కు 20 రోజులు సమయం ఉన్నందున ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తనను గెలిపిస్తే, తర్వాత మీకు నేను పాలేరుగా పనిచేస్తానని అన్నారు. అనంతరం పలు గ్రా మాల నుంచి వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు నూకల నరేశ్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం, ముక్కా లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బోడ కిషన్, బానోత్ మంగీలాల్, రేగ వెంకటేశ్వర్లు, సంపత్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నూకల సురేందర్, సుధాకర్‌రావు, కతార్‌సింగ్, కోడి రవి, నర్సింహా, యశ్‌పాల్, విష్ణు, అశోక్, శివ, విజయ్, ఎల్లయ్య, నవీన్, సమ్మక్క, రహీం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సభ ఏర్పాట్లపై స్థానిక నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

## 10న మంత్రి ఎర్రబెల్లి రెండోసెట్ నామినేషన్

- హాజరుకానున్న మంత్రులు హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్
- పాలకుర్తిలో భారీ బహిరంగ సభకు హాజరుకానున్న నేతలు

పాలకుర్తి రూరల్, నవంబర్ 7: బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ నెల 10వ తేదీన రెండోసెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా పాలకుర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్ హాజరుకానున్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సభా స్థలిని మంత్రి ఎర్రబెల్లి మంగళవారం పరిశీలించారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నాయకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా నిర్వహించే సభకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్, శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు హాజరవుతారని చెప్పారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించే సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షుడు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మా జీ మార్కెట్ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, రాంబాబు ఉన్నారు.



మరిపెడలో నూకల నరేశ్‌రెడ్డితో కలిసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోత్ కవిత

# కరోనా వైరస్‌లాంటి కాంగ్రెస్ మనకొద్దు

- బలిదానాలతో సాధించిన రాష్ట్రాన్ని దోపిడీదారుల పాలు చేయొద్దు
- ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ నాయకులు కంటికి కనిపించరు..
- నిత్యం ప్రజల మధ్యే ఉంటున్న నన్ను ఆశీర్వదించండి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్ 7: 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొనసాగించిన ఉద్యమ ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్పష్టం చేశారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు గెస్ట్‌హౌస్‌లో ఆటో కార్మికులు, మహిళలు, పార్టీ శ్రేణులతో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏనాడూ మద్దతు పలుకలేదని, సమైక్యవాదులకు కొమ్ముకాసి రాజకీయ పబ్బం గడుపుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల కరెంట్ వద్దు.. మూడు గంటలు చాలంటున్న కరోనా వైరస్ లాంటి కాం గ్రెస్ తెలంగాణకు అవసరం లేదన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ నాయకులెవరూ ప్రజలకు కనిపించరని అన్నారు. ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణను దోపిడీదారుల చేతుల్లో పెట్టొద్దని విజ్ఞులైన ఓటరు దేవుళ్లను కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీళ్లు లేక, కరెంట్ కోతలతో వేలాది ఎకరాలు భూములు బీళ్లుగా మారాయన్నారు. పల్లెల్లో కులవృత్తిదారులకు ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందుచూపుతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏటా రెండు పంటలకు సమృద్ధిగా నీళ్లు అంది రైతులు రెండు పంటలు పండిస్తున్నారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి రూ.10 లక్షల చొప్పున దళితబంధు, రూ.లక్ష చొప్పున బీసీ, మైనార్టీ బంధుతోపాటు గొల్లకురుమలు, మత్స్య, గీత, చేనేత తదితర చేతివృత్తిదారుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తున్నదన్నారు. సంక్షేమం నిరంతర ప్రక్రియగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రజల ఆశీస్సులతో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదన్నారు. మరిపెడ పట్టణంలో ఆటో, కారు డ్రైవర్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రాంలాల్, గంధసిరి అంబరీష, ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, ఆటో కార్మికుల గౌరవ అధ్యక్షుడు, కో ఆప్షన్ సభ్యులు మక్సూ ద్, హుస్సేన్, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, కృష్ణ, కంత్రోజు వెంకటచారి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సంక్షేమమే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

చిన్నగూడూరు, నవంబర్ 7 : ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మహబూబ్‌పాషాతో పాటు మరో20మంది యువకులు ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే

- పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలి
- ఓటు ఉందో, లేదో తెలియని వారు పోటీ చేయడం విడ్డూరం
- స్థానికేతరులను ఓటుతో తరిమికొడదాం
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

మరిపెడ, నవంబర్ 7 : పేదింటికి బిడ్డలకు ఆసరాగా నిలిచేలా ప్రజారంజకమైన మ్యానిఫెస్టోను విడుదల చేసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముమ్మాటికి మూడోసారి అధికారంలోకి రానుందని, ఇందులో తిరుగులేదని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత స్పష్టం చేశారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మంగళవారం ఆమె బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సమన్వయ కర్త నూకల నరేశ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. కేసీఆర్‌ను ఢీ కొట్టేందుకు సమైక్యవాదులంతా ఏకమవుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల మనసుల్లో సుస్థిరమైన స్థానం పొందిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో వందకు పైగా సీట్లు సునాయసంగా గెలుస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలది మేకపోతు గాంభీర్యమేనన్నారు. తెలంగాణ ఉద్యమం మొదలు, రాష్ట్ర విభజన హామీల వరకు ఏనాడు కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్పందించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరి తెలంగాణకు మరోమారు అన్యాయం చేయాలని చూస్తున్నట్లు తెలిపారు. రైతుబంధు పథకం ఆపాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో 65లక్షల మంది రైతుల ఖాతాల్లో పడాల్సిన పంట పెట్టుబడి డబ్బులు ఆగిపోయినట్లు తెలిపారు. ఓటుకు నోటు దొంగ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ చాలంటూ కాంగ్రెస్ వైఖరిని చాటుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో అంధకారం అలుముకుంటుందన్నారు. డోర్నకల్ నియోజకర్గంలో కనీసం ఓటు హక్కు ఉందో లేదో తెలియని నాయకులు పోటీ చేస్తున్నారని, స్థానికేతరులను ఓటుతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నాలుగు దశాబ్దాలుగా డోర్నకల్ ప్రజలతో మమేకమై పనిచేస్తున్న రెడ్యానాయక్‌ను భారీమెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ నాయకులేవరూ ఊళ్లల్లో కనిపించరని అన్నా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్, నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, వెంకన్న, అశోక్, సుందర్ పాల్గొన్నారు.